GITAM
(DEEMED TO BE UNIVERSITY)
(Estd. u/s 3 of the UGC Act, 1956)
VISAKHAPATNAM * HYDERABAD * BENGALURU
NAAC accredited with A+ Grade

# గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం

**విశాఖపట్నం**

---

## ప్రపంచ నీటి దినోత్సవ సందరభంగా

## గీతం మెడికల్ విద్యార్థుల ర్యాలీ

ప్రపంచ నీటి దినోత్సవాన్ని పురస్కరించుకుని గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి (జిమ్సర్ ) వైద్య విద్యార్థుల ఆద్వర్యంలో స్థానిక ఆర్కె బీచ్ వద్ద నుంచి వైఎమ్‌సిఎ వరుకు ర్యాలీని గురువారం తేది 22-03-18 న నిర్వహించారు.దాదాపు 300 మంది వైద్య విద్యార్థులు పాల్గొన్న ఈ ర్యాలీని జిమ్సర్ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్.పి.రావు, జిమ్సర్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి.శ్యామ్ ప్రసాద్ ప్రారంభించారు. నీటి వనరులను సంరక్షించండి- జీవితాన్ని కాపాడుకోండి, నీరు లేక పోతే -జీవితం లేదు అనే నినాదాలతో విద్యార్థులు ర్యాలీ అద్యంతం నినాదాలు చేశారు.నీటి వనరుల పై చైతన్యానికి ఈ ర్యాలీని నిర్వహించినట్లు జిమ్సర్ వైద్యకళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు.

**తేది: 22-3-2018,**
**విశాఖపట్నం.**

ఎన్.వి.నరసింహం
పత్రికా సంబంధాల అధికారి